ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
జిల్లా మేనేజరు వారి కార్యాలయము, కలక్టరు కార్యాలయ ప్రాంగణం, పౌర సరఫరాల భవనము, కాకినాడ

| ICDS/RG HALL/2018-19 | Dt.26.07.2018 |
|---|---|

## పాడైన కందిపప్పు బహి రంగ వేలం ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వద్ద పాడైన కంది పప్పు ఈ క్రింది సూచించిన విధముగా మండల స్థాయి స్టాకిస్టు పాయింట్లలో ఉన్నవి. సదరు పాడైనకందిపప్పు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ప్రకటన చేయుడమైనది.

| క్రమ సంఖ్య | మండల స్థాయి స్టాకిస్టు పాయింట్ పేరు | పాడైన కందిపప్పు (మెట్రిక్ టన్నులల్లో) |
|---|---|---|
| 1 | పిఠాపురం | 1.228 |
| 2 | గొల్లప్రోలు | 0.668 |
| 3 | రాజమండ్రి | 0.600 |
| 4 | కోరుకొండ | 4.650 |
| 5 | దివిలి | 3.187 |
| 6 | ఏలేశ్వరం | 1.182 |
| | మొత్తము | **11.515** |

పై బహిరంగ వేలం ది.09.08.2018 ఉదయం గం.11.00 లకు శ్రీ జిల్లా సంయుక్త కలక్టరు మరియు వృత్తిరీత్యా కార్యనిర్వహణ సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, తూర్పుగోదావరి జిల్లా వారి ఛాంబరు నందు జరుగును. బహిరంగ వేలము నందు ప్రభుత్వం వారు నిర్ణయించిన రేటు పైబడి కొనుగోలు చేయవలెను. సదరు సరుకును యధాస్థితిలో పూర్తిగా కొనుగోలు చేయవలెను.

బహిరంగ వేలమునందు పాల్గొనదలచిన వారు ది.08.08.2018 మధ్యాహ్నం గం.12.00లలోపు రూ.50,000/-ల చొప్పున సెక్యూరిటీ డిపాజిట్టుగా కార్యాలయపు పనిదినములలో శ్రీ జిల్లా మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కాకినాడ వారి పేరున డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను. మరియు ధరఖాస్తుదారు తప్పని సరిగా జి.యస్.టి.టిన్ (GST TIN) నెంబరు గల ధృవీకరణ పత్రమును జతపర్చవలెను.

హెచ్చు పాటదారు సరుకు విలువలో మూడవ వంతు సొమ్మును అదే రోజు చెల్లించి, వారి యొక్క వేలమును ఖరారు చేసుకొనవలెను. మిగిలిన సొమ్మును మూడు దినములలో చెల్లించిన పిదప మాత్రమే సరుకులు విడుదల చేయబడును. నిర్ధారించిన సరుకు విలువపై వర్తించే పన్నులను కూడా పాటదారు చెల్లించవలెను. పాటదారు వేరు వేరు మండల స్టాకిస్టు పాయింటుల నుండి పాడైన కందిపప్పును వారి సొంత ఖర్చులపై రవాణా చేసుకొనవలెను.

పై సరుకు పరిమాణములో హెచ్చు తగ్గులు ఉండవచ్చును. సరుకును యధాస్థితిలో తూకం బట్టి కొనుగోలు చేయవలెను. పూర్తి వివరములకు జిల్లా మేనేజరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కాకినాడ వారిని సంప్రదించవలెను.

ఆశక్తి గల వ్యక్తులు / వ్యాపార సంస్థలు సదరు పాడైన కందిపప్పును పైన ఉదహరకించిన మండల స్టాకిస్టు కేంద్రముల వద్ద స్వయంగా పరిశీలించుకొనవచ్చును.

ఈ బహిరంగ వేలం ప్రకటనను ఎటువంటి ముందస్తు సమాచారము / నోటీసు లేకుండా రద్దుపరిచే లేదా నిబంధనలను మార్చే అధికారము ఈ దిగువ సంతకముదారునకు కలదు.

సం/- మల్లికార్జున అన్నం,
జాయింటు కలక్టరు మరియు
వృత్తిరీత్యా కార్య నిర్వాహక సంచాలకులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కాకినాడ

//అనుమతిని//

జిల్లా మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కాకినాడ

26/7/18